ప్యూన్ తపాలా తీసుకొచ్చి ఆఫీసు ట్రేలో పెట్టి వెళ్ళిపోయాడు. ఫైల్‌ని మూసి పక్కనే వుంచి ఒక్కొక్క కవరేచింపి మరో ట్రేలో వెయిట్ క్రింద వుంచుతున్న శ్రీనివాస్ చివరి కవరు చింపి మడతపెట్టి వున్న కాగితం తీసి చదువుతూనే ఆశ్చర్యపోయాడు. అతని కనుబొమ్మలు ముడివడ్డాయి. ఆలోచిస్తూ కళ్ళు మూసి మరో నిమిషానికి తెరిచాడు. అర్థంకాక పై పంటితో క్రింద పెదవిని కొరుక్కుంటూ రెండుక్షణాలు అలాగే వుండిపోయాడు.

డియర్ శ్రీనివాస్‌గారూ ? అన్నకొత్త సంభోదన.

క్రింద సంతకం అనూరాధ ! ఎవరీ అనూరాధ పర్సనల్‌గా ఆఫీసు అడ్రసుకి ఉత్తరం వ్రాయ

లను చూడాలని ప్రయత్నించి విఫలురాలిన య్యాను. నేను నచ్చానని, కట్నం ఆడబడుచు లాంఛనాలన్నీ ఇరవై వేలకి మాట్లాడుకుని లగ్నం పెట్టుకున్నారు. మీ నాన్నగారూ మా నాన్నగారూ. నన్నుమీరసలు చూడందే నచ్చానని ఎలా చెప్పారా అన్న సందేహం కలిగింది. కట్నం డబ్బు పెళ్ళిరోజునే యివ్వాలని మీ నాన్నగారి షరతు. అప్పుకోసం మా నాన్నగారు ఊరిమీద పడ్డారు. లేదా వున్నఇల్లు తాకట్టు పెట్టాలని ప్రయత్నం. నా పెళ్ళి మిగతా వాళ్ళకి నీడలేకుండా చేస్తున్నదన్న బాధతో మీతో ముఖాముఖీ మాట్లాడాలనిపించి సాహసించి మీకీ ఉత్తరంరాస్తున్నాను. సాయంత్రం అయిదున్నరకల్లా శాంధోం బీచ్ బ్లూ

పోతే అలా ఆడపిల్ల చొరవ చేసి వ్రాస్తుందీ? ఏమయివుంటుందసలు ? ? వ్రాసిందే తడవుగా వెళ్ళి కలుసుకుంటే అనూరాధ ఏమయినా అనుకుంటుందేమో? ఆడపిల్ల వ్రాయగా లేనిది, తాను వెళ్ళితే తప్పేమిటి? విషయాలు తెలుస్తాయి...

శ్రీనివాస్ యం. ఏ. ఫస్ట్‌క్లాసులో పాసయిన వెంటనే ఇండస్ట్రీయలో ఆఫీసర్ పోస్టు రావటంతో శ్రీనివాస్‌ని మళ్ళీ లిస్టులో పడిన తరువాత తండ్రి జగన్నాధం కొడుకురేటుని పదిహేనువేలనుంచి యిరవై వేలకి పెంచాడు తండ్రి పట్టుపట్టటంతో పెళ్ళి చూపులంటూ అరడజనుమంది అమ్మాయిలను చూశాడు వాళ్ళు నచ్చక మెల్లకన్నో కాలువంకరో మూతి వంకరనో సాకు చెప్పేవాడు. రామ




టానికి కారణం ఏమిటి ? తన ఆలోచనలు కట్టిపెట్టి ఉత్తరంసావధానంగా చదవసాగాడు

"డియర్ శ్రీనివాస్‌గారూ !

నా యీ సంభోదన చూసి ఎవరయినా వుంటారన్న సందేహం క్షణం కలిగినా మరో క్షణంలో నేనెవరయినదీ గుర్తుకు వస్తుందని నాకు తెలుసు. నేను రిటైర్డ్ డాక్టర్‌రామనాధం గారి పెద్దమ్మాయిని. రెండువారాల క్రితం మీరు మాయింటికి పెళ్ళి చూపులకు వచ్చారు. ఆ పెళ్ళి కూతురిని నేనే !

"ఓ ! మైగాడ్ ! ప్రేమలేఖ వ్రాసిందన్న మాట ?" అనుకుని మరలా చదవసాగాడు శ్రీనివాస్.

"మీరు నన్ను చూడలేదు. పత్రికనుమొహానికి అడ్డుపెట్టుకునే కూర్చున్నారు. నేనుమిమ్మ

కలర్ లైటుస్థంభం దగ్గిర నిలబడి మీకోసం ఎదురు చూస్తూవుంటాను. నన్నగుర్తుపట్టేందుకు జడలో రెండు గులాబి పువ్వులు వుంటాయి. దయచేసి తప్పక రాకోర్తాను. మీతో మాట్లాడవలసిన విషయాలు చాలా వున్నవి.

నమస్కారాలతో అనూరాధ"

చదివి తేలికగా 'శ్వాసవదిలాడు శ్రీనివాస్ అది ప్రేమలేఖ కానందున ! అసలిలా ఉత్తరం వ్రాసి తనను కలుసుకోమని కోరటానికి గల కారణాలు ఏమిటి ?... రామనాధంగారు యిస్తానన్న కట్నం విషయంగాని లాంఛనాలలో గాని ఎలాంటితేడాలూ మాటల్లో దొర్లలేదు. "కట్నం పెళ్ళిరోజునే కావాలని మీ నాన్నగారి షరతు. అప్పుకోసం మానాన్నగారు ఊరి మీద పడ్డారు !" అన్న వాక్యం శ్రీనివాస్ మనసుని కలచివేసింది. ఎంత బాధలేక

నాధంగారమ్మాయి అనూరాధ బి. ఎ. సెకండియర్ చదువుతోందని శ్రీనివాస్ కివ్వాలను కుంటున్నారని రాయబారాలు జరగటం యిరు పెద్దలకు అంగీకారం కావటం; ఓమంచిరోజు చూసి పెళ్ళి చూపులను కున్నారు.

రిటైర్ డాక్టర్ రామనాధంగారిని ఎరుగని వారేలేరు. చాలా మంచివాడని; పరువు ప్రతిష్ఠలకు అతిధి మర్యాదలకు లోటులేదని; నలుగురూ అడపిల్లలయినా మంచి క్రమశిక్షణతో పెంచారని పెద్దమ్మాయికి రెండుసంవత్సరాల నాడే వివాహం చేశారని అనూరాధ రెండవ అమ్మాయి. ఆడపిల్లలందరూ తలిదండ్రుల మాటకి గౌరవం యిస్తారని; చాలా నిరాడంబరంగా వుంటారు అని తండ్రి చెప్పగావిన్నాడు "నేనిక ఏ అమ్మాయినీ చూడను ! మీకు నచ్చితే లగ్నం పెట్టుకోండి" అన్న కొడుకుని



Two Roses

బలవంతంగా ఒక ఆదివారం పెళ్ళి చూపుల తతంగం ఏర్పాటు చేశారు. కాబోయేవియ్యాల వారికి రామనాధం దంపతులు చేసిన మర్యాద యింతా అంతా కాదు. ఆ మర్యాదకే తబ్బిబ్బిలాడి పోయాడు శ్రీనివాస్. అందరూ హాలులో నున్న సోఫాలలో కూర్చున్నారు. టిపాయ్ మీద వున్న వారపత్రిక తీసుకుని ముఖానికి అడ్డుపెట్టుకుని చదువుకుంటున్న శ్రీనివాస్‌కి అనూరాధ వచ్చి ఎప్పుడు తివాసీమీద కూర్చుందో తెలియలేదు.

"నువ్వేమయినా అమ్మాయిని అడుగుతావట్రా ?... జగన్నాధం అడిగాడు.

"ప్రత్యేకించి నేను అడిగేదేముందిలే నాన్నా ? అన్నాడు పుస్తకంలోకే చూస్తూ; అసలు పెళ్ళికూతురిని చూడాలనిపించలేదు. అంతకు ముందు అమ్మాయిలను పరకాయించి చూశాడు. వాళ్ళ వికారచేష్టలు; వయ్యారాల చూపులు; కొన్నిరోజుల వరకూ మర్చిపోలేక పోయాడు. యిప్పుడు మరే వికారచేష్టలు చూడవలసి వస్తుందోనని ముఖానికి మరింత దగ్గరగా పత్రికను అడ్డుపెట్టుకున్నాడు ఎందుకయినా మంచిదని. అదంతా గమనిస్తున్న అనూరాధకి నవ్వువచ్చింది. అతను కూర్చున్న తీరుని బట్టి భారీ విగ్రహమని; అతను వేసుకున్న క్రీకలర్ పాంటుకి వైట్‌ఫుల్‌హాండ్ షర్టు టక్ చేశాడు. నల్లని చెప్పుల్లో తెల్లని పాదాలు కొట్టవచ్చినట్టు కనిపించుతున్నవి. ఎంత ప్రయత్నించినా అతని ముఖం చూసేందుకు వీలవలేదు అనూరాధకి. జగన్నాధం గారడిగిన రెండు ప్రశ్నలకు చక్కగా సమాధానాలిచ్చింది. ఆ తరువాత తనంతటతానే లోపలికి వెళ్ళి పోయింది.


మరో అరగంటకి అందరూ బైటకి వెళ్ళిపోయిన తరువాత తొందరగా డ్రాయింగ్ రూంలోకి వచ్చి కిటికీలోనుంచి బైటికి చూసింది. అప్పటికీ అతని వెనుక వైపునే కనిపించింది. ఆ నడకలోని ఠీవి అనూరాధని ఆకర్షించింది. పెళ్ళిచూపులకు వచ్చినమనిషి అమ్మాయిని చూడకుండా పుస్తకం అడ్డంపెట్టుకున్నాడేమిటా ? అన్న సందేహం ఆడవాళ్ళకి గలిగినా రామనాధంగారు ఆ విషయం గురించి అంత దీర్ఘంగా ఆలోచించలేదు. కుర్రవాడు అందమయినవాడు బుద్ధిమంతుడు. మంచిఉద్యోగంలో వున్నాడు. ఈ పెళ్ళిఅయితే చాలు అనుకుంటున్నాడు.

పెళ్ళి చూపులంటూనే వచ్చిన పెళ్ళికొడుకు ఆ అమ్మాయిని కళ్ళతోనే నమిలి మింగేవేసేటట్టు చూస్తారే ? అలాంటిది యితను యిదేమిటి పైగా చదువుకుని ఉద్యోగం వెలగబెట్టుతున్నవాడు ! చాలా విచిత్రమయినమనిషిలాగున్నాడే ? అందుకు కారణం అంటూ ఏమైనవున్నదా ? అన్న సంశయంతో నాలుగు రోజులు అన్యమనస్కంగా గడిపివేసింది.

"అమ్మాయి మాకు నచ్చింది. నచ్చబట్టే ఇరవై వేలనుంచి పదిహేనువేలకి యిష్టపడ్డాం పెళ్ళినాటికి పదిహేనువేలు యిస్తే లగ్నం పెట్టుకుందాం !" అంటూ జగన్నాధం మధ్యవర్తి ద్వారా రామనాధానికి కబురు చేశాడు. పదిహేనువేలు ఎలాగయినా సమకూర్చలేకపోతానా ? అనుకున్న రామనాధం ఆవారంలోనే లాంఛనాలవీ మాట్లాడుకుని లగ్నంపెట్టుకోవటం అన్నీ వెంటవెంటనే జరిగిపోయాయి. లగ్నమయితే పెట్టుకున్నారేగాని కట్నం లాంఛనాలకి, పెళ్ళి ఖర్చులక్కు కలిపి పాతికవేలు అవుతాయని అంచనా వేసాడు రామనాధం అంతడబ్బు ఎలాగని ఆలోచించసాగాడు. డబ్బు లభించలేదని మంచి సంబంధం వదులుకొనుటకు యిష్టంలేకపోయింది. ఉన్నడబ్బుతో పెద్ద కూతురు లక్ష్మికి వివాహం చేసి అత్తవారింటికి పంపాడు. పండుగల పురిటికని మరో నాలుగువేలు అదనంగా అయినవి. రెండవ కూతురు పెళ్ళికి ఎవరనయినా అప్పు అడగాలి ! లేదా ఈ మేడనయినా తాకట్టు పెట్టి అయినా ఈ కార్యంకాస్తా గట్టెక్కించాలి. యింతమంచి సంబంధం వదులుకుంటే మరి రావన్న అభిప్రాయంతో రెండు విధాల ప్రయత్నాలు చేస్తున్నాడు. తల్లిదండ్రులు మాట్లాడుకునే మాటలు అడపాదడపా వింటూనేవుంది అనూరాధ. ఈ పెళ్ళి ఎలాంటి విఘ్నాలు లేకుండా జరపమని తల్లి దేవుని ప్రార్థించటం కళ్ళారా చూసింది. ఈ ఇల్లు తాకట్టు పెడితే తల్లీతండ్రీ చెల్లెళ్ళిద్దరూ అద్దెకొంపలో వుంటారా ? తండ్రికి మరో ఆదాయం లేదు తాకట్టు విడిపించటానికి ? ఇల్లువుంది కాబట్టి తన పెళ్ళి చెయ్యగలరు ?? పెళ్ళి చేసుకుని తన దారితను వెళ్ళిపోతే చెల్లాయిల భవిష్యత్తు ఏమిటి?? యం. ఏ. ప్యాసయి ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ కట్నం కొరకు ఆశపడతారా ? అసలీ వరకట్నాల వ్యవస్థ ఎందుకు ఏర్పడినట్టు ?? తనను తాను పోషించుకోలేనివాడికి కూడా కట్నం కావాలి ! అలాంటప్పుడు శ్రీనివాసు కట్నం ఎందుకు వద్దంటాడు. డబ్బు చేదా ఏమిటి ? తండ్రిరోజూ బైటనుంచి నిరాశగా యింటిలోకి వస్తుంటే అనూరాధకి ఎంతో బాధనిపించుతోంది. తండ్రి పడేబాధను చూస్తుంటే తానసలు పెళ్ళి చేసుకోనని; బి.ఏ. కంప్లీట్ చేసి ఏదయిన ఉద్యోగం చేస్తానన్నా తల్లితండ్రులు అంగీకరించరని తెలుసు. తన పెళ్ళికోసం నిలువనీడ లేకుండా తల్లిదండ్రులకు చెయ్యటం అనూరాధకు సుతరామూ ఇష్టం లేదు. ఈ పెళ్ళి ఆపుచెయ్యటానికి తనవైపు నుంచి కంటే ఆ వైపునుంచి సాధించాలసుకుంది. ఆ ఉద్దేశ్యంతోనే ధైర్యంచేసి శ్రీనివాసుకి ఉత్తరం వ్రాసి పోస్టుచేసిన తరువాత అనూరాధ మనసు ప్రశాంతత పొందింది ...

* * *

స్కూటర్‌ని పేవ్‌మెంటుపక్కగా ఆపుచేసి లాక్ చేసి అటూయిటూ చూస్తూ నెమ్మదిగా నడవసాగాడు శ్రీనివాసు. అప్పటికీచాలామంది బీచ్‌ని ఆక్రమించారు' ముసలులు వేరుగాళ్ళు; జెలూస్లు, బఠానీలు అమ్మేకుర్రవాళ్ళ అరుపులు వింటూ బ్లూకలర్ లైటు స్తంభంఎక్కడ వుందో చూసుకుంటూ నడుస్తున్నాడు. ఎవరి తల్లోనయినా గులాబీ పువ్వులుంటే అనూరాధ అయివుంటుందేమోనని పరకాయించి చూసేవాడు, గులాబీలతోపాటు సన్నజాజులు కూడా వుండేవి. అనూరాధ వ్రాసింది రెండుగులాబీలని, సాయంత్రం అయ్యేసరికి ఆఫీసుల్లో అలిసిన ఆడామగ, వంటయిళ్ళల్లో మ్రగ్గే గృహిణులు కూడా సేదదీర్చుకొనుటకు బీచ్‌కి వస్తారు. ఆ మహాజనంలో అనూరాధ ఎక్కడ కూర్చుని వుంటుందో ? బ్లూలైటు ఎక్కడా అని పైవంక చూస్తూ నడుస్తున్నాడు. బ్లూకలర్ లైట్లు అక్కడక్కడా వున్నాయి. ఏ లైటు క్రింద వుంటుందని చూడటం ? వంటరిగా కూర్చుని వున్న ఆడవాళ్ళను పరిశీలనగా చూస్తూ ముందుకు నడవసాగాడు అలా కొంతదూరం నడుస్తూ బీచ్ షార్కు చివరగా నియాన్‌బ్లూలైటు క్రింద కూర్చున్న అమ్మాయి అనూరాధ కావచ్చు, అనుకుంటూ కొంచెం దూరంలో ఆగి పరిశీలనగా చూశాడు. సందేహం లేదు అనూరాధే; జడలో రెండుగులాబీపూలు జంటగా పాయతీసి ఒకటి అటు మరొకటి యిటు పెట్టుకునివుంది. పుస్తకాలు క్రిందపెట్టుకుని వాటిమీద ఎకనమిక్సు పెట్టుకుని తలవంచుకుని చదువుకుంటోంది.



ఏమని పలకరించాలో? అర్థం కావటంలేదు శ్రీనివాస్‌కి యింకా రాలేదేమని వాచీ చూసుకుంటూ తల ఎత్తి చూసింది. ఫాంటు జేబులో చేతులుంచుకుని ఠీవిగా నిలబడి తన వంకకీ చూడటంతో తడబడి తలవంచుకుంది. అవునా కాదా? అని అతని పాదాలవంక చూసింది. నల్లని చెప్పుల్లో తెల్లని పాదాలు!...ఈ పాదాలనే ఆనాడు తాను చూసింది. అతనే శ్రీనివాస్! తొందరగా లేవబోతున్న అనూరాధను చూసి చిన్నగా నవ్వుతూ దగ్గిరకొచ్చి వారించాడు.

"నమస్తే!" అన్నాడు చేతులు జోడించి.

"నమస్కారం!" ప్రతి నమస్కారం చేస్తూనే పిస్తుపోయింది. అతని వినయానికి తనను కలుసుకోమని ఉత్తరం అయితే వ్రాసింది గాని తీరా శ్రీనివాస్ వచ్చాక ఏ విధంగా తను చెప్పదలుచుకున్నది చెప్పటం? అన్న ఆలోచనలో పడిపోయింది.

"నిలబడి పోయారే? కూర్చోండి!" అన్నాడు శ్రీనివాస్ చొరవగా; అతనూ ఆశ్చర్యపోతున్నాడు. యింత అందమయిన అమ్మాయిని పెళ్ళి చూపులకు వచ్చి కూడా కన్నెత్తి చూడలేకపోయినందుకు...ఆకళ్ళల్లో ఎంత ఆకర్షణ? ...కుడిపక్కగా గడ్డం మధ్యలో బ్యూటీ స్పాట్ లాగా నల్లని పుట్టుమచ్చ! ఫుల్ వాయిల్ చీరపాదాలు కూడా కనిపించకుండా చీర కట్టినతీరు, విశాలమయిన నుదురు మధ్యగా ఎర్రని తిలకం బొట్టు. తలంటుకున్న జుట్టు గాలికి ముఖాన్ని కప్పేస్తుంటే ఎడమ చేతితో అలవోకగా పైకి తీసుకుంటున్న ఆదృశ్యం శ్రీనివాస్ మనస్సులో చెరగని ముద్రవేసింది.

"తన వంక యిలా కళ్ళతోనే నమిలి మింగి వేస్తున్నట్లున్న ఆతని చూపులు అనూరాధకి చిరాకనిపించింది. తానయి స్వతంత్రం చేసి ఉత్తరం వ్రాశానన్న తేలిక భావంకాదు కదా? అనుకుంది.

"కూర్చోండి!" మరలా అన్నాడు శ్రీనివాస్ తన చూపులు మరలించుకుని.

"ఊ!..." అంది దూరంగా వున్న సముద్రం వంక చూస్తూ.

రమ్మనమని ఎన్నో విషయాలు మాట్లాడాలని వ్రాసిన అనూరాధ మౌనం వహించటం సిగ్గుపడినట్లుగా భావించాడు శ్రీనివాస్.

"మీరు వ్రాసిన ఉత్తరం అందింది..." ఏం మాట్లాడాలో తెలియక ఉత్తరం సంగతి ప్రస్తావనగా ఎత్తాడు.

"మీరు వచ్చినందుకు చాలా సంతోషం!" నిలబడే అంది.

"అంతేనా?...యింకేమయినా విశేషం వుందా?...

"ఉంది!" అనాలనుకుని సిగ్గుతో అనలేకపోయింది అనూరాధ.

"మీరెంతో చనువుగా ఉంటారని. చదువుకున్న అమ్మాయిలకి చొరవ; ధైర్యం ఎక్కువని యీ ఉత్తరం చదివి అనుకున్నాను. నేనలా అనుకోవటం పొరపాటని యిప్పుడనుకుంటున్నాను!."

"అబ్బే!...అదేమీ కాదండీ?..." తడబడింది.

"మరేమిటండీ?..."చిన్నగా నవ్వాడు శ్రీనివాస్.

"దయచేసి నన్ను "అండీ" అనిపిలవకండీ? పేరుపెట్టి పిలిస్తే నేను సంతోషిస్తాను..."తలవంచుకుని జవాబిచ్చింది.

"మన మధ్య యింకా దూరంవుంది కాబట్టి గౌరవించటం నాధర్మం!" శ్రీనివాస్ మాట పొందిక; సంస్కారం ఉట్టిపడే అతని బహువచనం తీరు అనురాధను ముగ్ధురాలిని చేసింది. ఆతన్ని చూడాలనిపించినా సూటిగా చూడలేకపోతోంది. చూస్తే ఏమనుకుంటాడోనని.

"ఆ దూరం శాశ్వతంగానే దూరం కావాలని కోరుతున్నాను."


LAKSHMI
TIMBER
DEPOT

*Managing Partner :*
JAGATAPURAVU RAMA MOHANRAJU
*Timber, Furniture, Rosewood & Slabs*


లక్ష్మి టింబర్ డిపో
కలప, ఫర్నిచరు, రోజ్‌వుడ్
వాపరాయి వగైరా వ్యాపారం
గుడివాడ [కృష్ణా జిల్లా]



ఫోన్స్ : 230
రెసి : 264

పిన్నమనేని
శేషాద్రి అండ్ కో.,

కంట్రాక్టర్స్ : శ్రీ జయలక్ష్మి రైస్ మిల్,
మేనేజింగ్ పార్టనర్ : పిన్నమనేని రాజారావు,
గుడివాడ (కృష్ణా జిల్లా)



"అనూరాధా? ఏమిటి మీరంటున్నది?? మన వివాహం పట్టుమని రెండుదినాలు కూడా లేదు. ఏమిటీ ఈ అపశకునమాటలు?..." ఆశ్చర్యపోతూ అన్నాడు శ్రీనివాస్.

"అపశకునపు మాటలు కాదండీ? మన స్ఫూర్తిగా అంటున్న మాటలు. ఈ పెళ్ళి ఆపమని మ నాన్నగారితో చెప్పినా వినటంలేదు. దయచేసి మీకీ ఈ పెళ్ళి యిష్టం లేదని మీ వైపునుంచే అంగీకారం రావాలి?"

"ఆపని మీరే చెయ్యవచ్చునుగా." అర్ధం కాక అడిగాడు.

"నా బాధను అర్థంచేసుకునేది ఎవరండీ?"

"మీరెవరినయినా ప్రేమించారా?"

"శ్రీనివాస్ గారూ..." క్రోధ పూర్ణిత నేత్రాలతో అతని వంక చూసింది. తన తొందరకు బాధపడి మరలా అంది-

"క్షమించండి. ఎవరినయినా ప్రేమించారా? అన్న మీ ప్రశ్న అమితమయిన కోపం వచ్చింది. అలాంటి పనులు మా యింటావంటా లేదు. తానయివచ్చిన ఆడదాన్ని చులకన చెయ్యటం మీమగవాళ్ళకి పరిపాటి."

"కారణం యిది అని చెప్పకుండా ఆగ్రహపడితే నేను మరొక విధంగా ఊహించుకునే అవకాశం మీరే యిస్తున్నారు.." శాంతంగా అన్నాడు.

"ఎలా చెప్పేది." తనలో తనే గొణుక్కుంది. చల్లకొచ్చి ముంత దాచటం ఏమిటని పించినా ఏమనుకుంటాడు తీరా విన్నాక. అప్పుడలా వ్రాసిందేగాని ఎదటబడి చెప్పాలంటే అభిమానం అడ్డు వస్తోంది.

"ఇప్పుడు నన్నేమి చెయ్యమంటారో చెప్పండి." అసహనంగా అన్నాడు. అతనలా అడుగుతున్న కొలదీ చెప్పేయాలనుకుంది.

"మీ నాన్నగారు కట్నం పదిహేనువేలూ పెళ్ళి రోజునే యివ్వమన్నారు. మీసంబంధం పోగొట్టుకోలేక ఎక్కడా అప్పు దొరక్క వుంటున్న మా మేడను తాకట్టుపెట్టి డబ్బు సమకూర్చాలని మానాన్నగారి ప్రయత్నం. నాకింకా యిద్దరు చెల్లెళ్ళువున్నారు. నాన్నగారు రిటైర్ అయిపోయారు. తాకట్టు ఎలా విడిపించగలరు? అక్క పెళ్ళికి బావగారి గొంతెమ్మ కోరికలకి బ్యాంకి బాలన్సు. నాలుగెకరాలు సుక్షేత్రమయిన భూమి అయిపోయాయి. నా పెళ్ళితో వుంటున్న యిల్లు మార్వాడీకి అంకితం అయిపోతుంది. నిలువ నీడ కూడా దొరకదు అప్పుడు. ఈ ఒక్క సంవత్సర ఆగితే చేతికి డిగ్రీ వస్తుంది. ఆర్థికంగా కొద్దిపాటి నిలదొక్కు కోవచ్చు నన్నంటే మానాన్నగారు ఈపెళ్ళి జరగాల్సిందే నంటున్నారు."

"ఎందుకంత హడావుడి..." అర్థంకాక అడిగాడు.

"సరుకు మంచిదని తెలిసి బేరంచేసి డబ్బు లేదని వదులుకోలేక అప్పోసప్పో చేసి కొనుక్కోవాలను కోవటం సహజం. అందుకు ఏదో ఒక మార్గం అనుసరించాలి గదండీ?..."

"అయితే నేనో నాణ్యమయిన సరుకునే నని గ్యారంటీ యిచ్చాను.ఐ ఎస్. ఐ. ముద్ర లాగా. ఫరవాలేదిక." కొంటెతనం తొంగి చూసింది శ్రీనివాస్ మాటల్లో అనూరాధతల లజ్జాభారంతో మరింతవంగి పోయింది. మరింత వంగి పోయింది. శ్రీనివాస్ యింకేమీ మాట్లాడక పోవటంతో అనూరాధే అంది—

"మానాన్నగారు డాక్టర్‌గా పేరుపొందారు గాని అందరి డాక్టర్లలాగా వారికి సంపాదించే ఉద్దేశ్యంతో కాక మానవ సేవే మాధవసేవ అనుకున్నారు. కారణం! వారికి పేదలంటే వుంటే గేరాభిమానాలు. అలాగే రిటైర్ కూడా అయిపోయారు. ఆఖరికి స్వంత ప్రాక్టీసు పెట్టుకునీ తాహతుకు మించకుండా లేకుండా చేసుకున్నారు. నాపెళ్ళి అయిపోతే నా తరువాత నలుగురి సంగతి ఆలోచించాల్సిన బాధ్యత నాకున్నది. ఈపెళ్ళి ప్రస్తుతం ఆగిపోతే చాలు. మీ వైపునుంచి సాధించుకోవాలన్న ఉద్దేశ్యంతో సాహసించి మీకా ఉత్తరం వ్రాశాను."

శ్రీనివాస్ ఆలోచనల్లో పడ్డాడు. ఎప్పుడూ నిండుగా నవ్వుతుండే రామనాథంగారి వెనుక యిన్ని బరువు బాధ్యతలువున్న వన్నమాట- అనూరాధ చాలా దూరం ఆలోచించే అంటున్నది. కాని!...కాని....

శ్రీనివాస్ మాట్లాడలేకపోవటంతో అనూరాధ మరలా అంది—

"మీకే ఈపెళ్ళి యిష్టం లేదని చెప్పండి. మాయిల్లు తాకట్టుపెట్టటం విరమించుతారు. ఈసంవత్సరం ఎలాగో బానుపడింది. బి.ఏ. పూర్తిచేసి ఏదయినా ఉద్యోగంచేసి నాన్నగారితో పాటు కుటుంబభారాన్ని నేనూ వహించి వారి బాధలు నేనూ పాలు పంచుకుంటాను. అలాంటి అవకాశం నాకిప్పించండి.

"లగ్నం పెట్టుకున్న తరువాత కాదంటే మీనాన్నగారు చాలా బాధపడతారు. నలుగురిలో తల ఎత్తుకుని తిరగలేరు. నీవిప్పుడు పడే బాధ వారి అవమానంముందు ఏమంత ఎక్కువయినది కాదు. మీరు చేస్తానన్న సహాయం వివాహం అయిన తరువాత మీకుటుంబానికి చెయ్యవచ్చునుగా." అన్నాడు- అనూరాధ తల అడ్డంగా తిప్పింది. "మా అక్క కూడా యిలాగే అనుకుంది- మాబావ దృష్టి నాన్నగారి నుంచి వడుక్కోవటం తప్పితే సహాయపడే ఉద్దేశ్యం లేకపోయింది. పెళ్ళికి ముందున్న మాటలు ఆ తరువాత వుండదు

"అయితే మీరు చాలా చాలా ఆలోచించే వున్నారన్నమాట,"

"ఏం చెయ్యమంటారు? నాన్నగారు పడే బాధను చూడలేకపోతున్నాను."

"డబ్బు కోసమని ఈ వివాహం ఆపు చేయించటం అనేది ఎలాగా? మా నాన్నగారు ముందే కర్రపట్టుకుని యుద్ధానికి లేస్తారు.

అసలు ఏకారణం చెప్పితే సమంజసంగా వుంటుంది?..."

"నన్ను చెప్పమంటారా?..."

"చెప్పండి."

"మీ అమ్మాయి ప్రవర్తనదాగా లేదని తెలిసింది. మా ఈపెళ్ళి రద్దు చేసుకుంటున్నామని మానాన్నగారికి కబురు చెయ్యండి".

"అనూరాధా...." అదిరిపడ్డాడు శ్రీనివాస్ మరలా అన్నాడు." నిప్పులాంటి మా వంశం మీద-మీమీద లేని నిందను వేసిన పాపానికి వడికట్టమంటున్నారా?... అలాంటి తప్పు నేను ఎప్పటికీ చెయ్యను. అది నావల్ల కాదు. ఈ లగ్నానికి మన పెళ్ళి జరిగిపోవలసిందే."

"అసంభవం...."పెద్దగా అంది.

"మీ బాధ నాకు అర్థం అయింది. కాని నేనంత ఆత్మద్రోహానికి వడికట్టలేను. మీరు అసంభవం అనుకున్నది సంభవంగా జరగక తప్పదు. నా వివాహం జరగాలని మా నాన్న గారు యిప్పటికి ఎన్ని సంబంధాలో చూశారు. కొన్ని నాకు నచ్చక; మరికొన్ని మా నాన్న గారికి నచ్చక యిలా రెండు సంవత్సరాలు గడిచిపోయింది. మీనాన్నగారు కబురు చేసే సరికి మానాన్నగారికి ఏనుగు ఎక్కినంతగొప్పదనం వచ్చేసింది. అలాంటి మేము నీమీద లేని అపవాదులు సృష్టించి మనుష్యులంగా మనలేము. ఈవివాహం జరగనివ్వు అనూరాధా."

"అయితే మీరు కట్నానికి ఆశపడుతున్నారు కదూ?..."

"లేదు...నేను అలాంటి వాడిని కాదు. నాకే పన్నెండు వందల జీతం వస్తుంది. నన్ను కొంచెం ఆలోచించుకోనివ్వండి."

"మీరు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చే సరికి పెళ్లికాస్త అయిపోతుంది."

మరీ మంచిది. అప్పుడు యిద్దరం కలిసి ఆలోచించుకోవచ్చు." నవ్వాడు. అనూరాధకి కూడా నవ్వు వచ్చింది అతని మాటలకు. లోలోపలే అణుచుకున్నది.

"మీరేమి అనుకోనంటే ఒక మాట చెప్పుతాను."

ఏమిటన్నట్టు అశగా చూసింది శ్రీనివాస్ వంక.

"రేపు సాయంత్రం యిదేవేళకి యిక్కడే కలుసుకుందాం. నా నిర్ణయం ఏమిటో తెలియచేస్తాను. ఏ బెంగా లేకుండా నిశ్చింతంగా ఈ రాత్రికి నిద్రపొండి."

"ఎప్పుడు తెల్లవారుతుందా?"... ఎప్పుడు సాయంత్రం అవుతుందా? అన్న ఆత్రుతతో నిద్రరాదు...."

"మిమ్మలను చూడకముందు అయితే ఏమో అనుకునేవాడిని...చూసిన తరువాత మీరు తప్ప నా అర్ధాంగిగా వేరెవ్వరూ తగరనిపించింది!"

సిగ్గుతో తలవంచుకుంది.

"దొరవచేసి మీకు ఉత్తరం వ్రాసి రప్పించి నా బాధలన్నీ ఏకరువు పెట్టినందుకు క్షమించండి. ఈ కలయిక విషయం మనిద్దరిమధ్యనే గుప్తంగా నిక్షిప్తమయి వుండాలని నా కోరిక"

"తప్పకుండా !..." చెక్కిలి మీదనుంచి గడ్డంక్రిందబ్యూటీస్పాట్‌గా వున్న పుట్టుమచ్చ వంక చూస్తూఅన్నాడు. ఆ పుట్టుమచ్చ అనూరాధకి మరింత అందం పెంచింది...

"శెలవ్ ! నమస్కారమండీ!" అంటూ మరోసారి నమస్కరించి పుస్తకాలు తీసుకుని


Phone: 73757
Resi : 72589

Grams: PAPERHOUSE

మిత్రులకు, అభిమానులకు, ఖాతాదారులకు,

మనఃపూర్వక శుభాకాంక్షలు

అచ్చుకు, వ్రాతకు పనికివచ్చే
అన్ని రకాల కాగితాలకు, బోర్డులకు

యం. వి. కుటుంబరావు అండ్ కో

గులాబ్ చంద్ వీధి
విజయవాడ-1.

మీ జంనిండుగా పమిటచెంగు లాక్కుని తల వంచుకుని వెళ్ళిపోతున్న అనూరాధ వంక రెప్పవాల్చకుండా చూస్తూ వుండిపోయాడు శ్రీనివాసు. వయస్సుతో పాటు ఆర్థిక యిబ్బందులు, మంచీ చెడు గురించి దూరంగా ఆలోచించగల శక్తి ఆడపిల్లకే వుంది. యిలాంటి పరిస్థితులు ఎదురవుతాయని తనకసలు తెలియనే తెలియదు. ఎంత నేర్పుగా అంచనా వేసిందో ? కుటుంబ క్షేమంకోసం తనమీద నెపం వేసుకుంటానికి కూడా జంకని ఆమె ఆత్మస్థైర్యానికి ఆశ్చర్యపోయాడు.

లెక్చరర్ పాఠం చెపుతున్నా అనూరాధ దృష్టి పాఠం మీదలేదు. ఆ సాయంత్రం శ్రీనివాసు ఎలాంటి వార్త అందించుతాడో ? అదిమంచి వార్తా ? లేక చెడువార్తా ! తన సలహా ప్రకారం అతను చేయగలిగితేతాకట్టు పెట్టకుండా మేడ వుంటుంది. బి. ఏ. అయిపోతే ఉద్యోగం చేయవచ్చు ! అక్క పెళ్ళి అయిన తరువాత పెళ్ళిఅంటేనే సహనత కలిగింది. పెళ్ళిపేరుతో ఆడదాని జీవితానికి సంకెళ్ళు వేయటం. బావగారి గొంతెమ్మ కోరికలు విన్నప్పుడల్లా బాచి లెంపకాయకొట్టాలనిపించేది. శ్రీనివాసు మాత్రం అలాంటివాడు కాదా ?...లాంఛనాలు అని కట్నమనితండ్రి షరతులుగా మాట్లాడుతుంటే చూస్తూ వూరుకోలేదా ?... రేపుయింకెన్ని గొంతెమ్మ కోరికలు కోరతాడో ?

"అనూరాధా !... అనూరాధ ! లెక్చరర్ డస్టర్‌తో డ్రాయర్ మీద కొట్టింది.

"యస్ మేడం !" కంగారుగా లేచి నిలబడింది.

"వాడూయు మీన్ ?..." లెక్చరర్‌కంఠం ఖంగుమంది.

"ఐ డోంట్ నో మేడం !..."

క్లాసంతా పగలబడి నవ్వింది. తన పొరపాటు ఏమిటో గ్రహించింది. మేడం ప్రశ్న అడిగితే అదేమిటో వినకుండా తెలియదన్నది. తన కేమిటింత పరధ్యానం ?...

"సారీ మేడం !" తలవంచుకుని అంది అనూరాధ.

త్వరలో పెళ్ళికూతురు కాబోతున్నదికదా! కాబోయేశ్రీవారిని గురించిఆలోచించుతున్నది. వెనుక బెంచీలోని అమ్మాయి చిన్నగా అంది.


"ఆఫీసరట !" మరొక అమ్మాయి అందుకుంది.

"సైలెన్స్. సైలెన్స్ !" లెక్చరర్ మరోసారి డ్రాయర్‌కొట్టి కూర్చోమని అనూరాధకి చెప్పి తిరిగి పాఠం చెప్పబోయేంతలో బెల్లు కొట్టడంతో వెళ్ళిపోయింది. అందరూ అనూరాధ చుట్టూ చేరారు హేళన చెయ్యటానికి. అది గమనించిన అనూరాధ వెయిటింగ్ రూంలోకి వెళ్ళికూర్చుందామని లేవబోయే సరికి బుజాలు పట్టి నొక్కి కూర్చోబెట్టారు.

"ఎవరా పెళ్ళి కొడుకు? నామధేయంబేమి? ఏమా డిగ్రీ ? ఉద్యోగం పురుషలక్షణం కానిదే ఆలిని తెచ్చుకోనివాడేనా ? మా సందేహంబులు తీర్చకపోతే నీ తల వెయ్యివ్రక్కలవుతుంది జాగ్రత్త !"

అంటూ సంస్కృతాంధ్రాలతో సహతలొక ప్రశ్న వేశారు, అప్పుడే వీళ్ళందరికి ఎలా తెలిసిందబ్బా ?...అవును సుందరిది తమ యింటికి నాలుగవయిల్లేగా ! వివరాలు చెప్పక పోతే తనను బ్రతకనివ్వరు అనుకుని శ్రీనివాసుని గురించి వివరాలన్నీ టూకీగా చెపుతుండగా హిస్టరీ లెక్చరర్ రావటంతో అందరూ ఎక్కడివాళ్ళు అక్కడ సర్దుకుని లేచి నిలబడ్డారు. మేడం కూర్చున్న తరువాత కూర్చుని నోట్సులు తీశారు బుద్ధిమంతులులాగా! సమయానికి వచ్చి రక్షించినందుకు మనసులోనే మేడంకి కృతజ్ఞతలు అర్పించింది. లాస్టవర్ కాళీ అవటంతో అందరూ ప్లేగ్రౌండుకి వెళ్ళారు. అనూరాధ లైబ్రరీకి వెళ్ళుతున్నానని చెప్పి నెమ్మదిగా బైటికి వచ్చి బీచ్‌వైపుకి నడిచింది. తానునిన్న కూర్చున్న నియాన్‌ బ్లూలైటు స్థంబం క్రిందనే గుర్తుచూసుకుని కూర్చుంది. శ్రీనివాసు రావటం ఆలస్యం అయినా తానీలోపల నోట్సు వ్రాసుకోవచ్చునని పుస్తకాలు తీసి మోకాళ్ళ మీద పెట్టుకుని వ్రాసుకోసాగింది. మధ్యమధ్యతలఎత్తి చూస్తూనేవుంది శ్రీనివాసు వస్తున్నాడేమోనని. తన వాళ్ళ భవిష్యత్తు అప్పులపాలవటమా ? లేక ఆ బారినుంచి రక్షించుతాడా ? ఏదనీ నిర్ణయించుకోలేక పోతోంది అనూరాధ. అప్పటికీ కుర్రకారంతా చేరుకుంటున్నారు. తినుబండారాలమ్మే వాళ్ళ అరుపులూ ప్రారంభం అయ్యాయి. అవేమి లెక్కచేయకుండా వ్రాసుకోసాగింది. వ్రాయటం ఆపి మరో పుస్తకం తీసి శ్రీనివాసు బొమ్మ వెయ్యటం ప్రారంభించింది పెన్నుతో. ఫాంటుజేబులో చేతులుంచుకుని ఠీవిగా నిలబడి శ్రీనివాసు భారీ విగ్రహన్ని అందంగా వేయ్యటానికి ప్రయత్నించుతోంది. ఆ ప్రయత్నంలో శ్రీనివాసు రావటం గమనించలేదు. ఏమి వ్రాస్తున్నదో వెనుక నుంచి వంగుని పుస్తకంలోకి చూశాడు.

తన బొమ్మ అందంగా గీయటంలో కృతకృత్యురాలయిన అనూరాధను వాత్సల్యంగా చూశాడు. తను శ్రీనివాసులాగానే వేశానాలేదా అని మరోసారి చూసుకుంటూనే తన మీదనీడ లా గా పడటంతో ఉలిక్కిపడి తలయెత్తి చూసి




సిగ్గుపడి పుస్తకాన్ని మూసేసి లేచినిలబడింది అనూరాధ వంక పరిశీలనగాచూశాడు ఈసారి. మరింతగా ఈ వయసులో కలలు కని వాటికొక రూపు ఏర్పరచుకోవటం ఆడపిల్లలకి పరిపాటి. కుటుంబం ఆర్థికంగా యిబ్బందికి లోనయిందన్న బాధతప్పితే వివాహం చేసుకోవాలనేకోరిక అనూరాధకి వుందని గ్రహించాడు. అతనేమి చెపుతాడోనని చెవులురిక్కించింది అనూరాధ.

"మిమ్మలను ఒకటి అడుగుతాను చెప్పగలరా ?"

"చెప్పటం చెప్పలేక పోవటం మీరుఅడిగే ప్రశ్న మీద ఆధారపడి వుంటుంది."

"మీకు ఈ వివాహం మనస్ఫూర్తిగా యిష్టమేకదూ ?"

సూటిగా ఆమె కళ్ళళ్ళోకి చూస్తూ అడుగుతున్న శ్రీనివాసు వంక చూడలేక తలదించుకుంది. సరిగ్గా తనమనసులోనిమాటనే గ్రహించినట్టుగా మాట్లాడుతుంటే జవాబు చెప్పలేక పోయింది. మరలా శ్రీనివాసే అన్నాడు.

"మీ నాన్నగారు ఆర్థికంగా యిబ్బందిలో వున్నారు. యింకా యిద్దరు చెల్లాయిలుకి పెళ్ళి కావలసివున్నదని మీరు బాధపడుతున్నారేగాని మీకు వివాహం మనస్ఫూర్తిగా యిష్టమేనని నిన్న మీ మాటలను బట్టి అర్థంచేసుకున్నాను. ఆడపిల్ల కాబట్టి దూరదృష్టితో సాధకబాధకాలు ఆలోచించగలిగారు. మా మగవాళ్ళకి అంతదూరదృష్టి లేక పోవటం దురదృష్టం. అసలు విషయం చెప్పకుండా ఏమిటి ఉపోద్ఘాతం ? అసహనంగా అనుకుంది.

"చివరికి నేనొక నిర్ణయానికి వచ్చానండీ" అనన్నాడు.

"ఏమిటది ?" ఆత్రుతగా అడిగింది.




"మిమ్మల్ని వివాహమాడేందుకు నిశ్చయించుకున్నాను!"

రెడ్డొచ్చె మొదలాడు; అన్నట్లు ఏమిటి ఈ అనవసర ప్రసంగం అసలు విషయం చెప్పకుండాను। మనసులోనే విసుక్కుంది.

"ఆఫీసులో లోన్ తీసుకుని మీ నాన్నగారికి డబ్బుయిస్తాను. మీకూ మా ఆఫీసులోనే ఉద్యోగం దొరికేటట్టు చూస్తాను. నైట్‌కాలేజీలో చేరి బి. ఏ. కంప్లీటు చేద్దురుగాని. అప్పు తీసుకున్న డబ్బు కొంచెంగా సర్దుబాటు జీతాలమీద చేసుకుని ఏలాంటి గొడవలూ లేకుండా చేసుకుందాం. ఈ విషయం నలుగురికీ తెలియటం అంతమంచిదికాదు. మన జాగ్రత్తలో మనం వుండి అన్నీ చక్కపర్చుకోవటం మన విధి!"

ఆశ్చర్యవిస్ఫారిత నేత్రాలతో అతనివంక చూసింది. తాను యిలాంటి మాట వింటానని కలలో కూడా అనుకోలేదు. శ్రీనివాసు అమె కళ్ళకి దేవుడు లాగానే కనిపించాడా సమయంలో. తండ్రి అల్లుడు దగ్గరనుంచి డబ్బు స్వీకరించుతాడా? ఆ విషయమే శ్రీనివాసుని అడిగింది.

"అన్ని విషయాలూ మీనాన్నగారితోమాట్లాడాను. వారిని ఒప్పించే సరికి చాలా కష్టమయింది. కట్నం అడగటంలో మా నాన్నగారిది తప్పులేదు. కొడుకులను కన్నతల్లిదండ్రులు వాళ్ళమీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. డబ్బుగావాళ్ళ విలువను కూడా అంచనావేసుకుని. ఆ నిర్ణయాన్ని మార్చుకోలేరు. కట్నాలతో మేడలు మిద్దెలు కట్టలేక పోయినా సంఘంలో తమ పలుకుబడిని పెంచుకోవాలంటే కట్నం ఒక ఆయుధం. కట్నంతీసుకోకుండాకొడుక్కి పెళ్ళిచెయ్యటం అంటే నామర్దాగా భావించే వాళ్ళల్లో మా నాన్నగారు ఒకరు. యిందులో ఎవరి ఉద్దేశాలనూ తప్పుపట్టటానికి వీలులేదు. మీ నాన్నగారిని అవమానించాలని గాని అనుకోలేదు. మీ దూరదృష్టి చొరవా నన్ను ఆకర్షించాయి. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను."

"మీ నాన్నగారికి తెలిస్తే ప్రమాదంకదూ"

"జాగ్రత్త పడతాను. ఈ విషయం వారిదాకా రాదనే నా నమ్మకం. వస్తుందేమో అనిపించినరోజున ట్రాన్సఫర్ చేయించుకుందాం అల్లరి పడేకంటే అదేమెరుగుకదూ? పెళ్ళి అయిన వెంటనే ఉద్యోగానికి పంపుతున్నందుకు నన్ను క్షమించు!"

"మిమ్మల్ని క్షమించటమా? ఎంతమాట? ఆ మాటకొస్తే మీరే నన్ను క్షమించాలి. నా కోసం మీరింత త్యాగం చేస్తున్నందుకు మీకెలా కృతజ్ఞ...

మధ్యలోనే శ్రీనివాసు అందుకున్నాడు. "ఇది కృతజ్ఞతకాదు. ప్రేమఅంటారు. మనిద్దరి మధ్యనకృతజ్ఞతలకి తావే లేదసలు. ఈ అప్పు తీర్చవలసిన సగభారం మీమీద కూడా వుంది కాబట్టి. చదువుకున్న ఆడపిల్ల ఆర్థికంగా నిలద్రొక్కుకునేందుకు ప్రయత్నించాలిగాని పరువు మర్యాద అంటూ యింట్లోనే కూర్చోవటం నా కిష్టంలేని పనుల్లో మొదటిది. మగవాడితోపాటు ఆడది కూడా తనకాళ్ళమీద తాను ఆర్థికంగా; పరమార్థికంగా నిలబడ గలిగినప్పుడే యిలాంటి ఛాందస భావాలు అడుగంటాలంటే అవకాశాలు వున్నవి. యిలా ప్రతీ ఆడపిల్ల ధైర్యంతో ముందడుగువెయ్యగలిగిననాడు ఏ సమస్యనయినా తేలికగా పరిష్కరించుకోగలరు. మగవాడిమీదనే ఆధారపడాల్సిన ఆగత్యం స్త్రీలకి వుండదు.

"మీలాంటి వారు నూటికి ఏ పదిమంది వున్నా మనసాంఘికవ్యవస్థలోమార్పుఎప్పుడో వచ్చేది. కాని... మీరు దేవుడులాంటివారు."

"నాకు పొగడ్తలంటే యిష్టం వుండదు అనూరాధ గారూ! పెళ్ళి చూపులకు వచ్చినప్పుడు కన్నెత్తి చూడలేదు. చదువుకున్న ఆడపిల్లలు కృత్రిమ అలంకరణలతో ఎదుటివాళ్ళను ఆకర్షించుకొనుటకు ఎన్ని వికృత మార్గాలు అవలంభించుతారో కళ్ళారా చూసి మీరు అలాగే చేస్తారేమోనన్న సహనభావంతో పుస్తకం అడ్డుపెట్టుకునికూర్చున్నాను. మిమ్మల్ని తొలిసారిగా చూసినప్పుడు నా అంచనా తప్పయింది... చదువుతోపాటు ఆడపిల్లకి అణుకువ చాలా అవసరం కూడాను."

శ్రీనివాసు భావాలను ముగ్ధురాలై వింటోంది అనూరాధ. అతని వంక చూడాలంటేనే సిగ్గుగావుంది. ఈ పెళ్ళి తప్పిపోతేనే బాగుండునని రాత్రంతా అనుకుంది. యిప్పుడా బంధం మరింత గట్టిగా బిగుసుకు పోవటంతో మాటలే లేనట్టు మౌనంవహించింది వారిద్దరిమధ్యా వున్న బ్లూలైటు వెలగటంతో ఉలిక్కిపడ్డారు ఇద్దరూను. చాలా టైం అయిందని. ఒకరి మొహాలొకరు క్షణం చూసి నవ్వుకున్నారు. నిన్నమాట్లాడినంత ధైర్యంగా చనువుగా యిప్పుడు మాట్లాడలేక పోతోంది సిగ్గువల్ల. శ్రీనివాసు ఆమె కిప్పుడు పెళ్ళి కొడుకులాగానే కనిపించుతూన్నాడు. బీచ్‌లో జనం ఎవరిదారి వారిదే నన్నటుగా వున్నారు. మరొకరిసంగతి పట్టించుకునే తీరిక ఎవరికీ వుండదు. శ్రీనివాసు మునివేలితో అనూరాధ గెడ్డం పైకెత్తిపెట్టి పుట్టుమచ్చవంక చూస్తూనే చటుక్కున ఆమె రెండు పెదాలమీద ముద్దుపెట్టుకున్నాడు. అనుకోని ఈ హఠాత్పరిణామానికివిస్తుపోయి ఆ తరువాత తేలికగా హాయిగా నవ్వేసుకుంది.

అనుకున్న లగ్నానికి అనూరాధా శ్రీనివాసుల వివాహం బంధుమిత్రుల సమక్షంలో ఎలాంటిలోటులూ లేకుండానే జరిగిపోయింది. సప్తపది అవుతుండగానే వియ్యంకుడికి పది

హేనువేల రూపాయలు లెక్కబెట్టి యిచ్చిన రామనాథం గారికి చేతులు వణికాయి. గుండెల్లో బరువు; కళ్ళు చెమర్చాయి. నోటమాట పెగలలేదు. మీ డబ్బులు మీకే యిస్తున్నాను! అన్నభావం ఆయన మనసులో కదలాడుతునే వుంది. రామనాథం గారు పడుతున్న బాధను మరోరకంగా అర్థంచేసుకున్నాడు జగన్నాథం.

"మీరేమీ బాధపడకండి! మీ అమ్మాయి ఒకటీ మా అమ్మాయి ఒకటీనా? జాగ్రత్తగా చూసుకుంటాం. మా శ్రీనివాసు కూడా అభ్యుదయ భావాలు కలవాడే! మీ అమ్మాయికేలాంటి కష్టం కలుగనివ్వడు." అన్నాడు.

నిజమే... అభ్యుదయ భావాలుగలవాడు కాబట్టే తన బాధను అర్థంచేసుకుని ఏఅల్లుడూ కొడుకూ చేయలేనంత త్యాగం చేశాడు.అంతకంటే గొప్పవిషయంఏముందసలు. శ్రీనివాసు అన్నమాటలు గుర్తుకురాగానే కృతజ్ఞతతో రామనాథంగారి మనసు నిండిపోయింది.

బంధువులందరూ వెళ్ళిపోయారు. శ్రీనివాసు ఆఫీసు. అనూరాధ కాలేజీ మానలేదు. ఆ మరురోజు నుంచి మూడునిద్రలనే ఛాందసన భావాలకి స్వస్తి చెప్పాడు శ్రీనివాసు. ఆ సాయంత్రం ఆఫీసునుంచి వస్తూనే తన కిష్టమయిన గులాబీలను కొనుక్కొని జేబులో వేసుకుని మామగారింటికి వచ్చాడు. అతన్ని చూస్తూనే సిగ్గుల మొగ్గ అయిపోయింది అనూరాధ. గంటలు గడుస్తుంటే ఆమెకు తెలియని అలజడి కలుగ సాగింది. ఆ అలజడి వెనుక కృతజ్ఞత వుంది. గదిలోకి కోటికోర్కెలతో అడుగుపెట్టిన అనూరాధను దగ్గరకుతీసుకున్నాడు. అతని కళ్ళ నిండా అనురాగం కోరిక ప్రస్ఫుటించాయి. శ్రీనివాసు చూపుడు వేలితో గెడ్డం మీదవున్న పుట్టుమచ్చను తాకుతూ-

"ఈ పుట్టుమచ్చ నీకు ఎంత అందాన్ని యిస్తున్నదో తెలుసా? హఠాత్తుగాచూసినవ్వు పెట్టుకున్న బ్యూటీస్పాట్ అనుకున్నాను." అంటూ నవ్వాడు.

"ఉఁ..." అంది మాటదొరక్క. అతనలా పొగుడుతుంటే యింకేమి మాట్లాడుతుందసలు?

"ఏమిటంత తన్మయత్వంలో వున్నావు?" భుజంమీద చేతులువేసి దగ్గరకు లాక్కుంటూ అడిగాడు. తన మీద ఎంత కోరికవుందో అర్థం చేసుకున్న అనూరాధ సిగ్గుతో అతనిగుండెల్లో ముఖం దాచుకుంది. అతనిమీద ఏర్పడిన కోరికను యిష్టాన్ని కృతజ్ఞతను మనసులోనేవుంచుకుంటే ఎట్లా? చెప్పకపోతే ఎలా తెలుస్తుంది. చెప్పాలి?...

"మాటలురావా?..."నడుంచుట్టూ చేతులు బిగించుతూ అడిగాడు.

"రాకుండా చేశారుగా?" ఫక్కుననవ్వింది.

జేబులోనుంచి జంటగా వున్న గులాబీలను తీసి అనూరాధ జడలో పాయతీసి పెట్టాడు. పెట్టిన తరువాత వాసన చూశాడువంగుని.

శ్రీనివాసు గురించిన మధుర భావాలు చెప్పాలి. చెప్పకపోతే ఎందుకు? అనుకుంది. గుండెల్లో దాచుకున్న తలను ఎత్తి చిలిపిగా అతని కళ్ళల్లోకి చూస్తూ.

"ఈ లోకంలో వున్న మంచినంతా మీ ఒక్కరిలోనే చూశాను. అందుకు గులాబీలలోకి తేనె నా పెదవుల్లో; చందమామ వెన్నెలలోని లావణ్యం నా శరీరంలో ఆకాశమంత అనురాగం నా గుండెల్లో నిండిపోవాలి?"

"ప్రబంధనాయికలాగా ఎందుకోయివన్నీ?" నవ్వుతూ అడిగాడు.

"ప్రపంచంలో ఎవరూ పొందని ఆనందాన్ని తృప్తిని నేను మీకు యివ్వగలిగిననాడే నిజంగా నేను కృతజ్ఞత తీర్చుకున్నట్లు అవుతుంది."

"అనూ!...

అంటూ శ్రీనివాసు తన కౌగిలిలో మరింత బిగించి వేసి ఆత్రంగా ముద్దులతో నింపేశాడు. అతనలా చేస్తుంటేపరవశించిపోతోంది. అతడంటే అనూరాధకి వున్న ప్రేమ; ఆరాధనకి హద్దూ తృప్తే లేనంత పరవశంలో లీనమయిపోయారు. వారిద్దరి ప్రేమ చిహ్నంగా నలిగి రేకలు విడిపోయిన జంటగులాబీలు తలగడ మీద దుప్పటిమీద చిందరవందరగా పడివున్నాయి ఉదయానికి......

*With the Best Compliments From*

**Phone: 76863**

**Sri Kanakadurga Rice Mill**

*Contractors:* DHANEKULA RAVINDHRANATH TAGORE & CO..

*Manager:* **DHANEKULA RAVINDHRANATH TAGORE**

**Labbipet,**

**VIJAYAWADA-10**